


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

మంగళవారం, ఆగస్టు 29 2023 పేజీలు


### ఓట్ల కోసం సీట్ల కోసమో

## రాజకీయాలను చేయను

- పేద ప్రజల అభివృద్దే నా మొదటి ఎజెండా.
- నిరుపేద కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా పేదల కష్టాలు తెలుసు

ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, ఆగస్టు 28, మనం ప్రతినిధి :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40 వ డివిజన్లో 3 కోట్ల 15 లక్షల ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో దసరా రోడ్ వద్ద ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఉర్సు సిఆర్సి భవన్ వద్ద 32 లక్షల వ్యయంతో సిసి రోడ్లు డ్రైనేజీలకు, కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన తెలంగాణలో అద్భుత ప్రగతి సాధిస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడ కాంగ్రెస్, బీజేపీ నాయకులమని చెప్పుకొని కొందరు ఎవ్వరు స్థానికులు కాదని వారికి ఇక్కడ స్థితిగతులు ఏంటి అనేది వారికి అవగాహన లేదని వాళ్లకు మన బాధలు తెల్వదని ఎమ్మెల్యే అన్నారు. 77 ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో ఇంకా రోడ్లు మోరీల కోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం అంటే గతపాలకుల పుణ్యమేనని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గాన్ని 4 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని 1250 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని, పేదల మధ్య కలెక్టరేట్, బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వాడవడన సిసి రోడ్లు ప్రతి డివిజన్ లో అంతర్గత సిసి రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. నేడు 40 వ డివిజన్లో 3 కోట్ల 15 లక్షలతో గొప్పగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసమన్నారు ఇప్పటికే ఈ డివిజన్ మొత్తంగా సుమారు 18 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. 15 కోట్లతో ఉర్సు బండ్ అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గతపాలకులకు ఈ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయాలని, నిరుపేదల కు అండగా

-మిగతా 2లో

# పక్కా ప్లాన్‌తో రెక్కి





- జనగామలో ఆగని దొంగతనాలు
- ఇన్స్టాకాట్లో దొంగల హల్చల్
- సీసీ పుటేజ్ స్టోరేజ్ ఆర్డి డిస్క్ తో పాటు నగదు అపహరణ
- లాకర్లో ఉన్న 3 లక్షల 50 వేలను ఊడ్చేసిన దొంగలు
- సీసీ కెమెరాలోని చిప్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులు
- పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు
- అనుమానితులపై క్రైమ్ పోలీసులు స్పెషల్ పోకస్









**జనగామ, ఆగస్టు 28, మనం ప్రతినిధి :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఓ ప్రైవేటు సర్వీస్ కంపెనీలో దొంగలు పక్కా ప్లాన్ చేసి దొంగతనం చేసిన తీరు కేసు నమోదు కాకుండా సీసీ డిస్క్ తోపాటు నగదు అపహరించుకుపోయిన సంఘటన ఆదివారం రాత్రి జనగామ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఘటనకు సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పలు ప్రైవేట్ ఆన్లైన్ సర్వీస్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకుని జనగామ జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఇన్సాకాట్ ప్రైవేట్ సర్వీస్ కంపెనీ కార్యాలయంలో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 3 లక్షల 50 వేల నగదును అపహరించుకుపోయారు. రోజువారిగా విదులకు హాజరుకావడానికి కార్యాలయానికి చేరుకున్న ఉద్యోగలు షటర్ తెరిచి ఉండడం చూసి అవక్కాయ్యారు. లోనికి వెల్లిన ఉద్యోగులు దొంగతనం

-మిగతా 2లో



## కేసీఆర్ ప్రభుత్వం... పేదల ప్రభుత్వం

- అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట
- బిసి వర్గాల అభ్యున్నతికి బిసి బందు పథకం
- అర్హులందరికీ బిసి బందు పథకం
- బిసి బందు ప్రతీ నెల కొనసాగే నిరంతర ప్రక్రియ
- లబ్ధిదారులకు బిసి బందు చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్, ఆగస్టు 28, మనం ప్రతినిధి :** బిసి బంధు పథకంతో బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపుతున్నారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 44 వ డివిజన్ మామూనూరులోని గార్డెన్స్ లో నిర్వహించిన బిసి బందు చెక్కుల పంపిణికి ఎమ్మెల్యే

-మిగతా 2లో

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన మైనారిటీ నాయకులు




**వరంగల్ టౌన్, ఆగస్టు 28, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12 వ డివిజన్ మైనారిటీ కాలనీ చెందిన పెద్దలు మోసిన్, ఖాజామియా, హాజి, హసిఫ్, ఉస్మాన్ సోమవారం 'ఓ' సిటీ లోని క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం రాజ్ కిషోర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వారు నేడు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ గా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వడానికి ముందుకు వచ్చి నేడు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. తనని మరోమారు అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఏనుమాముల గ్రామస్థులు



**వరంగల్ టౌన్, ఆగస్టు 28, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 14 వ డివిజన్ ఏనుమాముల గ్రామానికి చెందిన 30 మందికి పైగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అధ్వర్యంలో హన్మకొండ లోని ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. మామిల్ల పల్లి కుమారస్వామి, మసోజు సాంబయ్య చారీ, మజోజు శోభన్ చారీ, కలకొండ బిక్షపతి, వీరచారీ, ప్రభాకర్ చారీ, సురేష్, రవీంద్ర చారీ, ప్రభకార్ చారీ, రమేష్, కిరణ్, తదితరులు పార్టీలో చేరడం జరిగింది.

## బిఅర్ఎస్ పార్టీలో చేరిన వంగపహాడ్ గ్రామస్థులు

**వరంగల్ రూరల్, ఆగస్టు 28, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 2 వ డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన 30 మందికి పైగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుండి బిఅర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరీ రమేష్ అధ్వర్యంలో హన్మకొండ లోని ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు బీజీపీ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పిట్టల రాజు నగబెల్లి కర్ణకర్, కమలాకర్, పైడి, రవి, వీరాస్వామి, పోషాలు, రవీందర్, లక్ష్మి, రజిత, సునీత, సరోజన, వనమ్మ, కోమల, రజినీ, సుభద్ర, రజిత, శ్రీవాణీ, ఉన్నారు.

## బెంగుళూర్‌లో క్రైస్ట్ వర్షిప్ సెంటర్ బ్రాంచ్










**శ్రీనగర్ కాలనీ, ఆగస్టు 28, మనం న్యూస్ :** బెంగుళూర్ లో సిటీ ప్రజలు దేవుని మహిమ చేత ఆశీర్వాదం పొంది క్రైస్ట్ వర్షిప్ సెంటర్ బ్రాంచ్ ప్రారంభమైంది. ప్రతి ఆదివారం ఉదయం 9 గంటలకు గుడ్ షెఫ్‌హర్డ్ హాల్, కాన్వెంట్ రోడ్, బిషప్ కాటన్ గర్ల్స్ హై స్కూల్ గేట్ ఎదురుగా బెంగుళూర్ లో క్రైస్ట్ వర్షిప్ సెంటర్ సేవలు ఉండునని నిర్వాహకులు తెలిపారు. కుటుంబ సభ్యులు అందరూ వచ్చి దైవజనులు డాక్టర్ జాన్ వెస్లీ చే అందించు గొప్ప వాక్యమునందుకుని ఆశీర్వాదము పొందాలని కోరారు.

## కేసీఆర్ ప్రభుత్వం... పేదల ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...**అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని బిసి కుల వృత్తులకు రూ లక్ష గ్రాంట్ రూపంలో 297 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 97 లక్షల విలువగల బిసి బంధు చెక్కులను, 11 మంది మైనారిటీ కార్పొరేషన్ లబ్ధిదారులకు 11 లక్షల విలువగల చెక్కులను మొత్తం 3 కోట్ల 08 లక్షల విలువగల చెక్కులను డిసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సీక్త పట్నాయక్, ప్రావీణ్య లతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతరించి పోతున్న కులవృత్తులకు జీవం పోయాలనే ముఖ్య ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ప్రతి కుటుంబానికి వంద శాతం సబ్సిడీతో లక్ష రూపాయల సాయం అందిచెందుకు బిసి బంధు పథకం ప్రవేశ పెట్టారని తెలిపారు. బిసి బందు పథకం ద్వారా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ప్రతీ నెల కొనసాగే నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. గత ప్రభుత్వాలు కులాలు, మతాల పేరిట ఓట్ల రాజకీయం చేశాయి తప్పితే కుల వృత్తులను కాపాడే ప్రయత్నం చేయలేదని అన్నారు. నేడు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ గౌరవంగా జీవించాలనే ఉదేశ్యంతో కులవృత్తులను బలోపేతం చేస్తున్న మహనీయుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. దళితబంధుతో ఇప్పుడిప్పుడే దళితులు ఆర్థికంగా ఎదుగుతున్నరని అన్నారు. కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ లాంటి పథకాలతో కేసీఆర్ పేదలపాలిట దైవంలా మారారని, రైతుబంధు, భీమా, 24 గంటల కరెంట్, కాళేశ్వరం ప్రాజెక్టు, రైతు రుణమాఫీతో రైతులు ఆనందంగా ఉన్నారని వివరించారు. దండగలా ఉన్న వ్యవసాయాన్ని పండగలా మార్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని వెల్లడించారు. కులవృత్తులు, చేతివృత్తులకు ఆపన్న హస్తం అందించి ఆదుకుంటున్న ఏకైక సీఎం కేసీఆరేనని అన్నారు. మహిళా సంక్షేమం, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీజేపీ, కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నాయని కేవలం మాయమాటలతో నాలుగు ఓట్లు, సీట్లు సంపాదించాలనే బీజేపీ కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో మన పథకాలు అమలవుతున్నయా...? ప్రజలు ఒక్కసారి ఆలోచన చేయాలని కోరారు. తెలంగాణ ప్రగతికి నిరంతరం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ కి ప్రజలంతా అండగా ఉండాలి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పక్కా ప్లాన్‌తో రెక్కి

**మొదటి పేజీ తరువాయి...** జరిగిందని నిర్ధారించుకుని సర్వీస్ కంపెనీ మేనేజర్ వంశీ కి సమాచారం అందించారు. దీంతో ఇన్సాకాట్ మేనేజర్ వంశీ కార్యాలయానికి చేరుకున్నాడు. ఆదివారం కార్యాలయం పనులు ముగించుకుని కంపెనీకి సంబందించిన డబ్బులు లాకర్లో బద్రపరిచి వెల్లగా అవి ఉన్నాయా లేవా అని చూసే సరికే లాకర్ కనిపించకపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.

**దొంగల కోసం పోలీసులు ఆరా.... పోలీసులకు సవాల్ గా మారిన దొంగతనాలు .......**

ఆదివారం అర్ధ రాత్రి గుర్తు తెలియని దొంగలు జనగామ జిల్లా కేంద్రంలోని ఇన్సాకాట్ సర్వీస్ కంపెనీలో చొరబడి 3.50 లక్షల రూపాయలను దొంగిలించుకుపోయిన విషయం సంబంధిత మేనేజర్ వంశీ పోలీసులకు సమాచారం అందించడంతో హుటా హుటిన ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. దొంగతనం జరిగిన తీరును పలుకోణాల్లో పరిశీలించి కంపెనీకి చెందిన ఉద్యోగుల మొబైల్ ఫోన్లను పరిశీలించారు. అనంతరం దొంగలను పట్టుకునే వేటలో సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లు, క్రైమ్ పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. వరుస దొంగతనాలు జరగడంతో పోలీసులకు దొంగలను పట్టుకోవడం సవాల్ గా మారింది. గత వారం రోజుల్లో వరుసగా దొంగతనాలు జరగడంతో ప్రజలు భయ బ్రాంతులకు గురవుతున్నారు. ఈ నెల 16 న జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ కాలనీలో లోనె మదుమోహన్ జీ ఇంట్లో ద్విచక్ర వాహనం, కూరగాయ వ్యాపారి లక్ష్మి 2.50 లక్షల రూపాయలను ఎత్తుకెళ్లిన సంఘటన మరవక ముందే ఆదివారం మరో దొంతనం జరగడం జనగామ జనాలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఏది ఏమైనా జనగామలో దొంగలు హల్చల్ చేయడం పోలీసులకు సవాల్ గా మారింది

### ఓట్ల కోసం సీట్ల కోసమో

## రాజకీయాలను చేయను

**మొదటి పేజీ తరువాయి...** ఉండాలని, పేదల అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని సోయి ఎందుకు లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నిరుపేద నిర్మూలన లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు.

కాంగ్రెస్ పాలకులు అజంజాహి మిల్స్ అమ్ముకుని ఉపాధిపై దెబ్బకొడితే పెద్ద మనసుతో ముఖ్యమంత్రి కేసీఆర్ సంగెంలో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసి ఇప్పటికి మూడు కంపెనీలు ఏర్పాటు చేశారన్నారు. వచ్చే ఏడాది నియోజకవర్గంలో కంపెనీలు తెచ్చి మన బిడ్డలకు ఉపాది దొరికే విదంగా చూస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఇన్ని రోజులు కనిపించని వారు ఇప్పుడు మనకు ఎదో చేస్తాం అని కల్లబొల్లి మాటలు చెప్తే ప్రజలు నమ్మవద్దని వారి తిరస్కరించాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గాన్ని ఇంత గొప్పగా అభివృద్ధి చేస్తున్న తనని ఆశీర్వదించి రాబోవు ఎన్నికల్లో గులాబీ పార్టీకి అండగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్ల రవి, డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వగిలిశెట్టి అనిల్ కుమార్, కోరే కృష్ణ, లక్కాకుల శ్యామ్, ఏలగొండ రవి, మరుపల్ల గౌతమ్, మహేందర్, రజినీకాంత్, శెట్టి మోహన్, వంగరి సురేష్, రాముల సదానందం, అవునూరి రామ్మూర్తి, చీర రమేష్, వగిలిశెట్టి సంజీవ్, ఎండి సలీం, గజ్జి సాంబయ్య, సాదుల రంజిత్, కుండే రాజు కుమార్, బోనాల సంపత్, తవుటం నరసింహ, చక్రపాణి, నాగరాజు, రామ్ కుమార్, ఇమ్రాన్, వహీద, శ్వేత, రజిత, పద్మశాలి సంఘం అధ్యక్షులు దేవసాని శేఖర్, గౌరవ అధ్యక్షులు కన్నె నర్సయ్య, కార్యదర్శి మోర సమ్మయ్య, భారత శ్రీశైలం, వెంగళ రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ఎమ్మెల్యే, పొంగులేటి మండల పర్యటన




**వెంకటాపురం నుగూరు, ఆగస్ట్ 28, మనం న్యూస్ :** మండలంలో నేడు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మండలాల పర్యటనలు చేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపడంలో భాగంగా చేపట్టినట్టు తెలిసింది. మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి, భవిష్యత్తు ఎన్నికల్లో చేపట్టవలసిన చర్యలు తదితర అంశాలపై ముఖ్య కార్యకర్తల సమావేశంలో చర్చించనున్నారు. ఈ పర్యటనలో భాగంగానే వారి రాక సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు ఉంటాయని తెలిసింది. ఎమ్మెల్యే వీరయ్య, పొంగులేటి శ్రీనివాస రెడ్డి మండల పర్యటనకు రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో నాయకుల్లో జోష్ నెలకొన్నది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా కృషి చేస్తోంది.

## దళిత జర్నలిస్టులను ప్రభుత్వం దళిత బంధు ద్వారా ఆదుకోవాలి

### -దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక కన్వీనర్ కంకణాల సంతోష్



**హసన్‌పర్తి, ఆగస్టు 28, మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న దళిత బందు పథకం ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయాలని దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక కన్వీనర్ కంకణాల సంతోష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో వేతనాలు లేకుండా పనిచేస్తున్న దళిత జర్నలిస్టు జర్నలిస్టులు వేతనాలు లేకుండా కేవలం నామ మాత్రంగ లైన్ ఎకౌంటు మీద ఆధారపడి కుటుంబ పోషణ భారంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా యజమాన్యాలు కనీస వేతనం ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వము దళిత బంధు పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి కోసం అమలు చేస్తున్న దళిత బంధు పథకం దళిత జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ప్రకటన వెలువడక ముందే అన్ని నియోజకవర్గాల పరిధిలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## సూరవీడు, కె కొండాపురం గ్రామాల్లో వైద్య శిబిరం



**వెంకటాపురం నుగూరు, ఆగస్ట్ 28, మనం న్యూస్ :** మండల పరిధిలోని సూరవీడు, కె కొండాపురం గ్రామాల్లో ఏదిర పిహెచ్‌సి సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరాలు నిర్వహించినట్లు ఎదిర వైద్యాధికారి భవ్య శ్రీ తెలిపారు. సూరవీడు గ్రామంలో 90 మంది, కె కొండాపురం గ్రామంలో 79 మందిని పరీక్షలు జరిపినట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించామని, గ్రామాల్లో విష జ్వరాలు కొన్ని ఉన్నందున రోగులందరికీ మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలను సేకరించినట్లు వైద్యాధికారి తెలిపారు.

### మీసేవ నిర్వాహకుల సమస్యలపై

# అధికారులకు వినతి పత్రాలు అందజేత



-పరకాల ఆర్డిఓ కి వినతిపత్రం ఇస్తున్న నిర్వాహకులు

**పరకాల, ఆగస్టు 28, మనం న్యూస్ :** గత కొన్ని రోజులుగా మీసేవ నిర్వాహకులు తమ సమస్యల పరిష్కారణ సాధనకై పై అధికారులను కలిసి వినతి పత్రాలు ఇస్తున్నారు అందులో భాగంగా పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి కే శ్రీనివాస్ కి ఇచ్చారు 2017 నాటికి మీసేవ ట్రాన్జక్షన్స్ 10 కోట్లు కన్స్ట్రక్షన్స్ దాటిన కూడా మీసేవ నిర్వాహకులకు కనీస గుర్తింపు కూడా లేకుండా పోయిందని వారు వాపోయారు ఒకప్పుడు మీసేవ నిర్వాహకన కేంద్రం నలుగురికి జీవనోపాధిగా కలిగి ఉండేదని నేడు ఒకరు బతకడం కూడా ఘనంగా మారిందని వారు అన్నారు 2010 లో ఉన్న సర్వీసులను పునరుద్ధరించాలని కమిషన్లు పెంచాలని ధరణికి సంబంధించిన సర్వీసులు అన్ని మీసేవ లాగిన్ లోనే ఉంచాలని ప్రతి మీసేవ యజమాని కుటుంబానికి హెల్త్ కార్డు, ప్రతి సంవత్సరం చెల్లించే ఎంఎస్సి ఫీజులు రద్దు చేయాలని స్టేషనరీ పేపర్లను ఉచితంగా పంపిణీ చేయాలని వారు కోరారు వాటితోపాటు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉచిత విద్యుత్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు నేడు తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగం పురోగతి సాధించడంలో మీసేవ నిర్వాహకుల పాత్ర కూడా ఉందని వారు అన్నారు సమస్యల పరిష్కారం కొరకై పై అధికారుల తీసుకెళ్తామని రెవెన్యూ డివిజన్ అధికారి కే శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు నారగాని రమేష్, పల్నాటి రాజేందర్, వేముల రాజేందర్, పుల్లూరి సునీల్, జన్ను విజయ్, వెంకట్ రెడ్డి, మామిడి ప్రమోద్, శివ, సామల రంజిత్ పాల్గొన్నారు

# ప్రమాద స్థలాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



**కాజీపేట, ఆగస్టు 28, మనం న్యూస్ :** కాజిపేట్ చౌరస్తా నుండి వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డును కలిపే ప్రధాన రహదారి సోమిడి శివారు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని బిజెపి జిల్లా నాయకులు శ్రావణ్ యాదవ్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సంధర్భంగా బీజేపీ నాయకులు మేకల శ్రావణ్ యాదవ్ మాట్లాడుతూ గత నెల కురిసిన భారీ వర్షాలకు రహదారి ధ్వంసం కావడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల భారినపడి తీవ్రంగా గాయపడిన ఘటనలు చోటు చేస్కుంటున్నాయన్నారు. రోడ్డు మరమ్మతుల గూర్చి సంబంధిత అధికారులకు, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన స్పందన కరువైందని విమర్శించారు. ఈ రహదారి మీదుగా అనేక విద్యా సంస్థల బస్సులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాలు రాక పోకలు సాగిస్తాయని, రాత్రి వేళ ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉన్న కారణంగా అధికారాలు ఇప్పటికైనా వెంటనే రోడ్డు మరమ్మతులు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కాయిత రాజ్ కుమార్ యాదవ్, మూల కరుణాకర్ రెడ్డి, కంది నవీన్, మేకల కుమార స్వామి, జక్కుల రమేష్, కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## ఎమ్మెల్యే అరూరి



**ఐనవోలు, ఆగస్టు 28, మనం న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఐనవోలు గ్రామానికి చెందిన కొల్లూరి దయాకర్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకునేందుకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రత్యేక చొరవ తీసుకొని 2 లక్షల రూపాయల 50 వేల రూపాయల ఎల్ఓసీ ని మంజూరు చేయించి నేరుగా లబ్ధిదారుకి గడపకు వెళ్లి ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి కేసీఆర్ కి,ఎమ్మెల్యే అరూరి రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎంపిపి మధుమతి, వైస్ ఎంపిపి మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మండల రైతు బందు కో ఆర్డినేటర్ సమ్మయ్య, ఎంపిటిసి కల్పన మధుకర్, దర్గా సొసైటీ వైస్ ఛైర్మన్ బాబు, బిసి సెల్ అధ్యక్షుడు వెంకన్న, సొసైటీ డైరెక్టర్ బాబు, గ్రామ శాఖ అద్యక్షుడు పరమేష్, వార్డు సభ్యులు అశోక్, బాబు, యూత్ అధ్యక్షుడు అనిల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నరేందర్‌ను కలిసిన హన్మకొండ జిల్లా టిఎన్జీఓస్




**వరంగల్, ఆగస్టు 28, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ని 'ఓ' సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హనుమకొండ జిల్లా టిఎన్జీఓస్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యమ కాలం నుండి ఉద్యోగులతో ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్యే నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, సహా అధ్యక్షుడు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్, రాము నాయక్, కత్తి రమేష్, లక్ష్మి ప్రసాద్, జిల్లా టిఎన్జీఓ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



**కాటారం, ఆగస్టు 28, మనం న్యూస్ :** మంథని నియోజకవర్గంలోని కాటారం, మల్హర్రావు, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల మండలాలకు రెండు కోట్ల 68 లక్షల 50 వేల సిడిపి నిధులను మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం మంజూరు చేయించారు. కొయ్యూరు నాగులమ్మ దేవాలయం, కొండంపేట, హన్నాన్పల్లి, ముత్తారం, ధన్వాడ, దామరకుంట, బయ్యారం, నస్తూర్ పల్లి, దేవరాపల్లి, విలాసాగర్, సింగారం, యామన్ పల్లి, బోర్ల గూడెం పలుగుల రాపల్లి కోట, సర్వాయిపేట, మోదేడు, లెంకళ్ గడ్డ తో కలిపి 22 బస్టాండ్ నిర్మాణానికి, పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జై భీమ్ కార్యాలయంలో బహుజన సమాఖ్య లోగో ఆవిష్కరణ



**హనుమకొండ వడ్డేపల్లి, ఆగస్టు 28, మనం న్యూస్ :** హనుమకొండ వడ్డేపల్లి జై భీమ్ కార్యాలయంలో తెలంగాణ బహుజన సమాఖ్య లోగో ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆర్‌పిఐ జిల్లా అధ్యక్షురాలు శనిగారపు అనిత, రామంచ సారన్న, ఇల్లందుల భాస్కర్, తాళ్లపల్లి యోబు, మధు, శ్రీధర్ గౌడ్, సంపత్ గౌడ్, అరుణ్, సంపత్, శ్యామ్, వేమన, లడ్డు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ రిజర్వేషన్ల పెంపు ప్రకటన స్వాగతిస్తున్నాం

వెంకటాపురం నుగూరు, ఆగస్ట్ 28, మనం న్యూస్ : ఎస్సీ రిజర్వేషన్ల పెంపు పై కాంగ్రెస్ ప్రకటన ను స్వాగతిస్తున్నామని మాదిగ జేఏసి జిల్లా అధ్యక్షుడు రమేష్ తెలిపారు. శనివారం చేవెళ్లలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఈ మేరకు డిక్లరేషన్ చేయడం అభినందనీయమన్నారు. ఎస్సీల రిజర్వేషన్లను 18 శాతం పెంచుతామని ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో జరిగిన మాదిగ జేఏసీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్సీల రిజర్వేషన్ వర్గీకరణ జనాభా దామాషా ప్రకారం చేపడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీలలో కులాల వారీగా ఎవరి జనాభా ఎంత ఉంటే వారికి అంత వాటా దక్కేలా విభజించాలన్నారు. ఎక్కువ జనాభా కలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అందేలా డిక్లరేషన్ లో మార్పులు చేయాలని కోరారు. డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ ప్రకారం మాదిగ మాల ఉప కలాలకు వేరువేరు కార్పొరేషన్ డిమాండ్ ను దళిత డిక్లరేషన్తో ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీలు ప్రజల పట్ల తమతమ విధానాలను ప్రకటిస్తూ ఉంటాయని, అందులో భాగంగా తరతరాలుగా ఏజెన్సీలోని ప్రత్యేక పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్న తమను ప్రత్యేకంగా ఆదుకోవాలని అన్నారు. మైదాన ప్రాంత దళితులతో పోటీ పడలేక, రాజ్యాంగం కల్పించిన హక్కులు పొందలేక వెనుకబాటుకు, నిరాదరణకు గురైన ఏజెన్సీ దళితుల బ్రతుకులు మార్చడానికి కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్, బిఎస్పి, టిడిపి, కమ్యూనిస్టు పార్టీలు పునరుల చేయాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు ఆలోచించాలని కోరారు. అంతకుముందు ఎస్ ఎల్ రిజర్వేషన్ పెంపు ప్రకటన వ్యవహారంపై టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, డాక్టర్ పిడమర్తి రవి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సమావేశంలో మాదిగ జేఏసీ మండల అధ్యక్షుడు తోకల అంజి శివ నవీన్ సాయిచంద్ చరణ్ విజయ్ స్వామి నాగార్జున రాంబాబు రాజు విష్ణు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల అనుచరులకే బిసి బంద్

### సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్



**టేకుమట్ల, ఆగస్టు 28, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేద బిసి లందరికీ బిసి బందు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించింది కానీ నిరుపేద బిసి లకు ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధుల అనుచరులకే బిసి బందు ఇస్తున్నారు వాళ్ల లిస్టు ఫైనల్ చేసి పంపిస్తున్నారు గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం ఒకల పేర్లు ఉంటే ఎమ్మెల్యే దగ్గర పోయిన తర్వాత మరొకరి పేరు లిస్టులో ఫైనల్ అవుతుంది ఓట్ల కోసము మళ్లీ గెలవడం కోసం వేస్తున్న ఎత్తుగడలో భాగమే బిసి బంద్ దీని పేరుతో బిసి లను మరోసారి మోసం చేస్తూ వాళ్ళ అనుచరులకు ప్రకటించడం నిరుపేద బిసి లను మరోసారి మోసం చేస్తుంది వాళ్ళ జనాభా దమాషా ప్రకారం కేటాయించాలి కానీ వాళ్ల కార్యకర్తలకే కేటాయించినట్లుగా కొట్టొచ్చినట్టుగా కనబడుతోంది మిగతా బిసి ల ఓట్లు అవసరం లేదా వీళ్లు ఓట్లేస్తేనే మళ్లీ గెలుస్తారా అని అడుగుతా ఉన్నాం నిరుపేద బిసి లకు బిసి బంద్ కేటాయించాలని డిమాండ్ చేస్తా ఉన్నాం ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అదే విధంగా ఉండాలి కానీ కొంతమంది కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయి. ఎస్సీ ఎస్టీ బిసి లందరూ ఆలోచించాలి రానున్న కాలంలో ఈ నాయకులకు బుద్ధి చెప్పాలంటే మీ ఓటును న్యాయబద్ధంగా వినియోగించుకోవాలి ఇలాంటి ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యేను తప్పకుండా ఓడించాల్సిన అవసరం ఉన్నది అందుకు మీరంతా ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఆలోచించి చైతన్యవంతంగా ముందుకు పోయి ఓడిస్తే తప్ప మార్పు రాదని ఆలోచించడానికి అవకాశం మీ చేతిలో ఉంది ప్రభుత్వ సంక్షేమ పథకాలు న్యాయబద్ధంగా అమలు జరగడంలేదు స్వార్థపూరితంగా వాళ్ళ అనుచరులకే కేటాయించడం అన్యాయమని ఆరోపిస్తున్నాం ఇలాంటివి గనక జరుగుతే ప్రజల చేతిలో తప్పకుండా ఓటమి పాల్ అవుతారని అన్నారు. నియంతగా పాలిస్తున్న రాజకీయాలకు చర్మ గీతం పాడాలని పిలుపునిస్తున్నాం.

# పార్టీలకతీతంగా స్థానికులను గెలిపించండి

### -గుంట నక్కలా చూస్తున్న కడియం శ్రీహరిని ఓడించండి
### -మాదిగల అస్తిత్వ ఆత్మగౌరవ సదస్సు
### -ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 28, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో మాదిగలను అనగా తొక్కాలని చూస్తున్నారని అందులో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో రాజయ్యను తొలగించడానికి కడియం శ్రీహరి నియమించడానికి ప్రముఖ పాత్ర పోషించింది కడియం శ్రీహరి యేనని ఇలాంటి నాయకులను స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో మాదిగలు ఐక్యంగా నిలచి పార్టీలకతీతంగా కడియం శ్రీహరిని ఓడించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారుస్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో మా గార్డెన్లో ఏర్పాటు చేసిన సదస్సుకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మాదిగలను అణగదొక్కేందుకు కేసిఆర్ ప్రభుత్వం కడియం శ్రీహరి లాంటి వారు ఎంతోమంది ఉన్నారని ఇటీవల శాసనసభ అభ్యర్థుల ఎంపికలో115 సీట్లను ప్రకటించారు అందులో ముఖ్యంగా స్టేషన్ ఘన్పూర్ లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ తాటికొండ రాజయ్యకు కేటాయించకుండా ఉప కులాలకు చెందిన కడియం శ్రీహరికి సీటు ఎలా కేటాయిస్తారని ఆయన తీవ్రంగా విమర్శించారు నియోజకవర్గంలో 70 వేల ఓట్లు కలిగిన మాదిగలకు ఇవ్వకుండా దళిత దొర పేరుగాంచిన కడియం శ్రీహరికి ఇవ్వడంలో మాదిగల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు ఎంత ప్రేమ ఉందో అని ఆయన తీవ్రంగా విమర్శలు చేశారు నవంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున హైదరాబాదులో సభ నిర్వహిస్తామని మాదిగలకు టికెట్లు ఇస్తారా ఇవ్వరాఅనేది ఆ సభలో తేలుస్తామని ఆయన అన్నారు. రాజయ్య పై అనేక ఆరోపణ చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన ఉపముఖ్యమంత్రి పదవిని తొలగించి కడియం శ్రీహరికి అంటగట్టాడని ఆయన ఆరోగ్యశాఖ మంత్రులు అవినీతి ఆరోపణలు చేసి ఆయన ఏమి చేశాడో తేటతెల్లం చేయలేదని కానీ ఇతర శాఖలలో మంత్రులు స్వయంగా అవినీతి బయట పెడితే వారిని ఎందుకు తొలగించలేదని ఇటీవల నియోజకవర్గంలో ఒక మహిళతో ఆయన మాట్లాడిన సంభాషణను ఎవరు చేయించారు అనేది నియోజకవర్గ ప్రజలకు తెలుసునని రాజయ్య కు మద్దతు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దళితులకు రావలసిన సీట్లను తప్పకుండా దళితులకే కేటాయించాలని లేనియెడల ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా కార్యకర్తల నాయకుల ప్రజల విశ్వరూపాన్ని కేసీఆర్ ప్రభుత్వానికి చూపెడతామని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సదస్సులో బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలతో పాటు నాయకులు బొజ్జపల్లి సుభాష్ కొయ్యడ మల్లేష్ మాజీ జెడ్పిటిసి గుర్రం యాదగిరి ఏసుబాబు ఏలియా బొడ్డు ప్రభుదాస్ సుకన్య పైసా రాజేందర్ మాదాసు వెంకటేష్ విజయ్ శ్యామ్ పొట్ల మహేష్ నరేష్ లతోపాటు 5 మండలాలకు చెందిన కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .


# ఆటోడ్రైవర్ ను సత్కరించిన పోలీస్ కమిషనర్



**వరంగల్, ఆగస్టు 28, మనం న్యూస్ :** తన ఆటోలో మరిచిపోయిన బంగారు అభరణాల బ్యాగును నిజాయితీగా బాధిత మహిళకు అప్పగించిన ఆటో డ్రైవర్ ఫయిముద్దీన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ సోమవారం ఘనంగా సత్కరించి నగదు రివార్డును అందజేసారు. వివరాల్లోకి వెళితే రెండురోజుల క్రితం కాశిబుగ్గ ప్రాంతానికి మహిళ బంగారు అభరణాలు వున్న బ్యాగును ఆటో దిగే క్రమంలో ఆటోలో మరచిపోవడం జరిగింది. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు ముందస్తుగానే నగరంలో ఆటో డ్రైవర్లకు సమాచారం ఇచ్చారు. కొద్ది సేపటికి బాధిత మహిళ మరిచిపోయిన బ్యాగును తన ఆటోలో గుర్తించిన ఆటోడ్రైవర్ ఫయిముద్దీన్ వెంటనే పోలీసులతో పాటు ఆటో యూనియన్ సభ్యులకు సమాచారం ఇచ్చి బంగారు అభరణాల బ్యాగును పోలీసులకు అందజేసారు. ఆటో డ్రైవరును వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సిపి ఘనంగా సత్కరించి నగదు పురస్కారాన్ని అందజేసారు. బంగారు నగలు ఆటోలు మరిచిపోయిన విషయాన్ని తెలుసుకోని వేగంగా ట్రాఫిక్ అధికారులను అప్రమత్తం చేసిన రవి తోపాటు, బాధిత మహిళకు బ్యాగు అప్పగించడంలో సహకరించిన ఇంతేజార్‌గంజ్ కానిస్టేబుల్ కరీముద్దీన్ ను సైతం వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఏసిపి భోజరాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న పాల్గొన్నారు.

# తాళం వేసివున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు






**వరంగల్, ఆగస్టు 28, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసివున్న ఇండ్లల్లో చోరీలకు పాల్పడుతున్న దొంగను సిసిఎస్, హనుమకొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. దొంగ నుండి పోలీసులు పది లక్షల తొమ్మిది వేల రూపాయల విలువగల 163 గ్రాముల బంగారు, 180 గ్రాముల వెండి అభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి క్రైమ్స్ ఏసిపి మల్లయ్య వివరాలను వెల్లడిస్తూ సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ మండలం కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన సన్నిది అంజనేయులు అలియాస్ అంజి చదువుకునే రోజుల్లోనే చెడు వ్యసనాలకు అలవాటు పడి చోరీలు చేయడం ప్రారంభించి పోలీసులకు చిక్కి పలుమార్లు జువైనల్ హోంకు తరలించారు. కొద్ది రోజుల అనంతరం నిందితుడు మరో మారు మిర్యాలగూడ, ఖమ్మం, హుజూర్ నగర్, గద్వాల్ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడటం నిందితుడు పోలీసులు పలుమార్లు అరెస్టు చేసి జైలుకు తరలించారు. నిందితుడిలో జైలు విడుదలయిన అనంతరం కూడా ఎలాంటి మార్పు రాకపోవడంతో నిందితుడు మరోసారి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తాళం వేసివున్న ఇండ్లను లక్ష్యంగా చేసుకోని మొత్తం ఎనిమిది చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో హనుమకొండ, కేయూసి పోలీస్ స్టేషన్ల పరిధిలో మూడు చొప్పున మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చోరీలకు పాల్పడ్డాడు. ఈ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు క్రైమ్స్ డిసిపి అధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని పోలీసులు నిందితుడిని గుర్తించారు. సోమవారం నిందితుడు చోరీ సొత్తును విక్రయించేందుకుగాను హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ పరిసరాల్లో తిరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు నిందితుడి పట్టుకోని తనఖీ చేయగా నిందితుడి వద్ద బంగారు ఆభరణాలు గుర్తించి పోలీసులు నిందితుడి అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు పాల్పడిన నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన క్రమ్స్ ఏసిపి మల్లయ్య, హనుమకొండ ఏసిపి కిరణ్ కుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు సూర్య ప్రసాద్, శంకర్ నాయక్, హనుమకొండ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఏఏఓ సల్మాన్ పాషా, హనుమకొండ ఎస్ఐ సతీష్, సిసిఎస్. ఎస్ఐ సంపత్ కుమార్, బాపురావు, ఏఎస్ఐ లు తిరుపతి, అశాఖీ, హెడ్ కానిస్టేబుళ్ళు రవికుమార్, మహ్మద్ అలీ, వేణుగోపాల్, శరుద్దీన్, జంపయ్య, కానిస్టేబుల్లు నజీరుద్దీన్, శ్రీకాంత్, నర్సింహులు, హోంగార్డ్ కుమార స్వామిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# బీసీల సింహగర్జన విజయవంతం చెయ్యాలి

**-సీఎం సీటు బీసీ లకు ఇవ్వాల్సిందే..**

**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి**



**పరకాల, ఆగస్టు 28, మనం న్యూస్ :** పరకాల పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 10న బీసీల సింహగర్జనను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ హాజరయ్యారు. అదేవిధంగా పరకాల మాజీ ఎమ్మెల్యే మోలుగూరి బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రకటించిన 115 బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులలో 22 మందిని మాత్రమే ప్రకటించారు. అదేవిదంగా కాంగ్రెస్ బిజెపి ప్రకటించే ఎమ్మెల్యే అభ్యర్థులలో 56% సీట్లు కేటాయించి ముఖ్యమంత్రి అభ్యర్థిని బీసీలకే ప్రకటించాలని కోరారు. బిసీలకు కావలసినది గొర్రెలు, బర్రెలు, చేపలు కాదు అని రాజ్యాధికారం కావాలని తెలియజేశారు. సెప్టెంబర్ 10న నిర్వహించే బీసీల సింహం గర్జనను విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి అభ్యర్థి బీసీ అభ్యర్థిని ప్రకటించిన పార్టీలకు పూర్తి మద్దతు ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర రాజు,శోభ, బైరి రవి కృష్ణ , రాజమౌళి, కుమార్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకొస్తాం

**-కాంగ్రెస్ పార్టీ సిపిఐ నాయకులు చుంచు రవీందర్**



**హసన్‌పర్తి, ఆగస్టు 28, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ లో పనిచేస్తున్న నాయకులు కార్యకర్తలు అందరం కలిసికట్టుగా సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు రాజేందర్ అన్నారు . కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనలతో సోమవారం హసన్ పర్తి మండలంలోని సీతంపేట, గంటూరు పల్లి, పెంబర్తి గ్రామాలలో ప్రచారం నిర్వహించి ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు రెండుసార్లు అధికారం ఇస్తే రాష్ట్ర అందాకారంలోకి పోయిందని తెలిపారు. గ్రామ , గ్రామాన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకులతో పటిష్టంగా బలంగా ఉన్నదని నాయకులం అందరం కలిసికట్టుగా సమిష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని కార్యకర్తలతో తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎవరికి అసెంబ్లీ అభ్యర్థిగా టికెట్ కేటాయించిన కలిసికట్టుగా పనిచేసి వారిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా చుంచు రవీందర్ ఆయా గ్రామాలలోని ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు నాయకుల తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, జిల్లా నాయకులు నద్దునూరి కిషన్, నాగరాజు, సుధాకర్, రాయపు రెడ్డి, సత్యం, లక్ష్మణ్, పోరెడ్డి, చాణక్య, కిషన్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన నూతన సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులు



**వరంగల్, ఆగస్టు 28, మనం న్యూస్ :** వరంగల్ పోలీస్ కమిషనరేటు నూతనంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన సైబర్ క్రైమ్ ఏసిపి గా విజయకుమార్, ఇన్స్పెక్టర్ లక్ష్మీనాయరణ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇరువురు అధికారులు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకోని పూల మొక్కలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు పోలీసులకు సవాళ్ళుగా మారుతున్నాయని, సైబర్ నేరాలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేసే దిశగా సైబర్ క్రైమ్ విభాగం పనిచేయాలని పోలీస్ అధికారులు సూచించారు.

# భూమి పూజ చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**హనుమకొండ టౌన్, ఆగస్టు 28, మనం న్యూస్ :** హనుమకొండ మల్లికంబా మనో వికాస కేంద్రంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ భూమిపూజ చేశారు. మానసిక వికలాంగుల వసతి గృహంలో కొన్ని రూములు శిథిలావస్థకు చేరడంతో దాతల సహకారంతో నూతన భవనం నిర్మాణం కోసం 50 లక్షల విరాళాలు సేకరించి నూతన భవనం నిర్మాణము చేసేందుకు ముందుకు వచ్చిన దాతలను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అభినందించారు. సమాజంలో స్వచ్ఛంద సంస్థలను ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు.

# మద్యం తాగితే ఇక కోర్టుకే



**టేకుమట్ల, ఆగస్టు 28, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్ టి గ్రామంలో టేకుమట్ల ఎస్ఐ గట్ల సుధాకర్ ప్రతి వాహనాన్ని చేశారు ఈ సందర్భంగా వాహనం కలిగిన ప్రతి ఒక్కరిని మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రతి ఒక్కరు వాహనానికి సంబంధించిన పేపర్లు తోపాటు హెల్మెట్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు ఇవి లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలతో పాటు కోర్టుకు వెళ్ళవలసి వస్తుందని ప్రతి వాహనదారునికి సూచించారు. ఈ వాహన తనిఖీల్లో ఎస్ఐ గట్ల సుధాకర్ పాటు కానిస్టేబుల్ సుమన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# తూర్పున గులాబీ జెండా ఎగరేస్తాం

## -ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్ టౌన్, ఆగస్టు 28, మనం న్యూస్ :** 23 వ డివిజన్ కొత్తవాడ పాత కురగాయల మార్కెట్ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జెండా గద్దె బిఆర్ఎస్ పార్టీ ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సోమవారం హాజరై పార్టీ జెండా ఎగరేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గులాబీ జెండా కు ఉన్న పవర్ ఏంటి అనేది దేశవ్యాప్తంగా తెలుసని కేసీఆర్ నాడు మొదలు పెట్టిన ప్రస్థానం నేడు ఈ గులాబీ జెండా కోట్లాది ప్రజల అండగా ఉంటుందన్నారు. కేసీఆర్ నాయకత్వన ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి నిరుపేదల నిర్మూలను కృషి చేస్తామని రాబోవు ఎన్నికల్లో వరంగల్ తూర్పులో గులాబీ జెండా ఎగరేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, కార్పొరేటర్ సురేష్ జోషి, డివిజన్ అధ్యక్షులు బొల్లు సతీష్, బిఆర్ఎస్ నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, కట్ల వెంకటేష్, ఎల్పుల సునీల్ యాదవ్, బాషకార్ల హరికృష్ణ, భేతి అశోక్, పాక సుధాకర్, కర్రె రవి, సోమరాతి శ్రీకాంత్ బడుగు గణేష్ తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం




**హనుమకొండ సుబేదారి, ఆగస్టు 28, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 29 ఆగస్టు, 2023 మంగళవారం రోజున " నేషనల్ స్పోర్ట్స్ డే " సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, అత్యవసర సమయంలో రక్తం దొరకకుండా ఎవరు చనిపోవద్దు అనే ముఖ్య ఉద్దేశంతో తేదీ 29 ఆగస్టు, 2023 మంగళవారం రోజున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు " రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ సుబేదారి, హనుమకొండ" లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. 18 - 60 సంవత్సరాల మధ్య వయసు వారు, 50 కిలోల కంటే ఎక్కువ బరువు కలిగి, ఆరోగ్యంగా ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చునన్నారు. రక్తదానం చేసిన వారు కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు, 18 సంవత్సరాలు పూర్తయిన యువతీ, యువకులకు మా యొక్క విజ్ఞప్తి .. తలసేమియా చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం అవసరం ఉంటుంది. తలసేమియా చిన్నారులకు సరైన సమయంలో రక్తం దొరకక పోతే వారు చనిపోయే ప్రమాదం ఉంటుంది కావున తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడాలి కోరుకుంటున్నాం స్వచ్ఛందంగా రక్తదానం చేయాలనుకునే రక్తదాతలు బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) 9490115105, కొత్తకొండ అరుణ్ కుమార్ 9666109108, బొట్టు కమలాకర్ 9951751796 ఫోన్ నెంబర్లకు కాల్ చేసి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# కందుల బండ భూమికి సరిహద్దులు నిర్ణయించి పేదలకు పంచాలి

## -బొట్ల చక్రపాణి సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్



**కాజీపేట, ఆగస్టు 28, మనం న్యూస్ :** కాజీపేట మండలం న్యూ శాయపేట పరిధిలోని సర్వే నంబర్ 579,599 లో గల కందిబండ భూమికి సరిహద్దులు నిర్ణయించి ఆ భూమిని రక్షించాలని, ఆ భూమిలో ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, అలాగే దళితుల భూముల్లో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసిన ఆ ఇండ్లను 42 మంది దళితులకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలతో కలిసి సోమవారం కాజీపేట తాసిల్దార్ కార్యాలయం ముందు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కి అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని చక్రపాణి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలందరికీ డబల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి 9 సంవత్సరాలు గడిచిన వరంగల్ నగరంలో ఏ ఒక్కరికి ఇండ్లు ఇవ్వలేదు. అలాగే ప్రభుత్వ భూమి కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకుంటున్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వం అధికారులు రక్షించలేదని ఆయన అన్నారు. అందుకే ఇల్లు లేని పేదలందరిని సమీకరించి భూ పోరాటం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ప్రభుత్వ స్థలంలో 100 గజాలు ఇచ్చి గృహలక్ష్మి పథకం కింద 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అందులో న్యూ శాయంపేట ఏరియా కందుల బండ ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 579,599 లో 7ఎకరాల భూమికి సరిహద్దులు నిర్ణయించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే 42 మంది దళితుల భూమి ప్రభుత్వం తీసుకొని డబల్ బెడ్రూమ్ ఇల్లు నిర్మాణం చేసి రెండు సంవత్సరాలు దాటుతున్న ఆ ఇండ్లను నేటికీ పంపిణీ చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. తక్షణమే ఆ ఇండ్లను 42 మంది దళితులతో పాటు ఇల్లు లేని నిరుపేదలందరికీ తక్షణమే పంచాలని డిమాండ్ చేశారు. లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉంటాయని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య జంపాల రమేష్ వస్కుల మల్లేశం, దండు దయాకర్, నాయకులు జస్వంత్, గణేష్, విజయ్, బొచ్చు భాగ్యలక్ష్మి, శిరీష, లలిత, కల్పన, సుజాత, రేణుక, 150 మంది ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు



**వరంగల్ టౌన్, ఆగస్టు 28, మనం న్యూస్ :** 32 వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చింత వేణు, మండ శ్యామ్ ఆధ్వర్యంలో డివిజన్ లోని యూత్ ఈగ సతీష్, రాముల గణేష్, ఎస్కె సోహెల్, సుందరగిరి పవన్, వెన్నం రాజు, రచ్చ సందీప్, పల్లపు సంపత్, తౌటం రాజు, రమేష్, వరుకుప్పల శీను, కోట కృష్ణ, కందుల పవన్ తదితరులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్, కార్పొరేటర్ పల్లం పద్మ రవి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, మాజి కార్పొరేటర్ నాగపూరి కల్పన సంజయ్ బాబు, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# టెంట్ హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ శివనగర్, ఆగస్టు 28, మనం న్యూస్ :** జనం సాక్షి పత్రిక విలేకరి వల్లపు భాగ్యరాజ్ పేరుకవాడ లో నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌస్ ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ అధ్యక్షులు మిరిపెల్లి వినయ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బిఆర్ఎస్‌లో చేరిక



**వరంగల్ టౌన్, ఆగస్టు 28, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 20 వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ యాదగిరి బిఆర్ఎస్ నాయకులు గోరంట్ల మనోహర్ ఆధ్వర్యంలో సోమవారం 'ఓ' సిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి యాదిగిరిని పార్టీలో ఆహ్వానించారు. 30 సంవత్సరాలు సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి పని చేసి, 4 పర్యాయాలు కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులుగా రామ యాదగిరి పని చేసారని కాంగ్రెస్ నాయకత్వంపై విరక్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నేడు పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

# నిరుపేద నిర్మూలనే మా లక్ష్యం

**- భవిష్యత్తులో నియోజకవర్గంలో కంపెనీలు నెలకొల్పి ఉపాధి అవకాశం కల్పిస్తాం**
**- అభివృద్ధికి కేరాఫ్ గా తూర్పు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతా**
**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్, ఆగస్టు 28, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో 4 వేల కోట్ల నిధులుతో అద్భుత ప్రగతి సాధిస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 32 వ డివిజన్లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వెళ్లిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కు డివిజన్లోని ప్రజలు పూలు జల్లుతూ హారతిచ్చి బొట్టుపెట్టి ఘనంగా స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని 32 వ డివిజన్ లో కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో సోమవారం 2 కోట్ల 95 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ కి తూర్పు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని అందుకే మనకు అత్యధిక నిదుకు కేటాయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు 32 వ డివిజన్ లోని అన్ని ప్రాంతాలను గొప్పగా అభివృద్ధి చేస్తున్నామన్నారు ప్రజల అభ్యున్నతి, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని అందుకే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పాలకులు అభివృద్ధి చేయడం చేతకాలేదని కానీ ఇప్పుడు కల్లబొల్లి మాటలు చెప్తూ ప్రజలను మభ్యపెట్టడానికి వస్తున్నారని వారికి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. నానమియా తోటలో సోమవారం శంకుస్థాపన చేసిన కమ్యూనిటీ హాల్ కు కేటాయించిన 10 లక్షలతో పాటు అదనంగా మరిన్ని నిదుకు కేటాయించి రెండు అంతస్తులు, లిఫ్ట్ సౌకర్యం వుండే విదంగా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (ఎన్ఏసి) ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారికి కుట్టు మిషిన్ల పంపిణీ చేశారు. మరోమారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నామని తనని మరింత మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ రవి, మాజీ కార్పొరేటర్ కల్పన సంజయ్ బాబు, కుడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, మండ శ్యామ్, వంగరి కోటి, వెల్ది శివ మూర్తి, ఎరుకాల మహేందర్, కరాల రాజమని, బొమ్మల అంబెద్కర్, కొండరాజు, గౌడ సందీప్, శోభన్, భిక్షపతి, దస్తగిరి, బత్తిని సతీష్, మండల గౌరమ్మ, మాదాసి భిక్షపతి, ఎల్లన్న, నరేగే శ్రీను, కళావతి నాగమణి గోక సతీష్, యూత్ నాయకులు మండ సాగర్ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు

# ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో స్థానం సంపాదించుకున్న స్వేరో పదం

**-ఆర్ఎస్పి కి అభినందనలు తెలిపిన స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొచ్చు రాజు**



**పరకాల, ఆగస్టు 28, మనం న్యూస్ :** స్వేరోస్ పదాన్ని ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో చేర్చడం చాలా సంతోషకరమైన విషయం అని స్వేరోస్ స్టూడెంట్స్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొచ్చు రాజు తెలియజేశారు స్వేరో అనేది పోర్టుమాంటెయూ ఇక్కడ 'ఎస్‌డబ్ల్యూ' అంటే సోషల్ వెల్ఫేర్, ఏరో అంటే ఆకాశంలో (గ్రీకు) ఆకాశమే పరిమితి అని సూచిస్తుంది సామాజిక సంక్షేమం, ఈపదాన్ని ఆర్ఎస్ రూపొందించారు ప్రవీణ్ కుమార్ 2013లో తెలంగాణ సంఘ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ (టిఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్) ఆంధ్ర ప్రభుత్వం స్థాపించిన బోర్డింగ్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న సామాజికంగా అనగారిన వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రోత్సహించేందుకు ఆయన ఈ పదాన్ని ఉపయోగించారు సాంఘిక సంక్షేమ విద్య సంస్థలు తమ జీవితాలను మరింత సులభంగా, వేగంతో నిర్వహించేందుకు సరైన విలువలు అవసరమైన నైపుణ్యాలు ఎంచుకున్న అధ్యాయన రంగాలు, ఆధునిక జీవితంలో సవాళ్లు పరిజ్ఞానంతో సంపూర్ణంగా అమర్చబడి ఉండేలా చూసుకోవలసిన సొసైటీ ఇప్పటివరకు 2.5 లక్షల మంది విద్యార్థులు చేర్చుకుంది అయితే నెట్ వర్కింగ్ కు ప్లాట్ ఫారమ్ లేదు ప్రభుత్వ కార్యక్రమాల లబ్దిదారులు తమ గుర్తింపును రీ- ఇంజనీర్ చేయడానికి తిరిగి వచ్చారు. స్వేరోస్ నెట్ వర్క్ అత్యంత విలువైన సాధనం వంటి మిషన్ లో కలిసి రాణించగలరని సందేశాన్ని కూడా పంపారు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన కు అభినందనలు తెలుపుతూ ఎస్‌డబ్ల్యూఏఈఆర్ఓ (సోషల్ వెల్ఫేర్‌ంస్కై ఈస్ ది లిమిట్స్, సాంఘిక సంక్షేమ విద్యార్థులకు ఆకాశమే హద్దు అని అర్థం దీనిని విద్యార్థులు, సాంఘిక సంక్షేమ పాఠశాలల పూర్వ విద్యార్థులు తమ సాంప్రదాయ కులానికి వ్యతిరేకంగా కలంకంతో పోరాడడానికి ఒక ఆకాంక్షనక గుర్తింపుగా కూడా ఉపయోగిస్తారు ఒక సాధారణ పదం నుండి విప్లవం వరకు తయారైందని వారు అన్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ డిఎస్‌పి వెంటే పరకాల ప్రజలు - పూరెళ్ళ రమేష్



**పరకాల, ఆగస్టు 28, మనం న్యూస్ :** ధర్మ సమాజ్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెల్ల రమేష్ చేపట్టిన పాదయాత్ర ఎనిమిదవ రోజు నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో విజయవంతంగా కొనసాగింది ఇంటింట ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా అభ్యర్థి పూరెల్ల రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఏ మూలన చూసిన అంధకారమే తప్ప అభివృద్ధి శూన్యం మిషన్ భగీరథ వాటర్ రావడం లేదు డ్రైనేజీ కాలువలు లేక మురుగునీరుతో రోగాల బారున పడుతున్నారు, దళిత బందు లేదు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయలేదు, ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో అక్రమంగా పల్లె ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేశారు, వర్షాకాలం వాగు దగ్గర బ్రిడ్జి నిర్మాణం లేక రాకపోకలు బంధు అయి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు, అయినా ఈ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కి చలనం లేకుండా స్పృహ కోల్పోయి మతిస్థిమితంతో పాలన చేస్తూ ప్రజల మరణాల కి కారణం అవుతున్నాడు, పరకాల మండలం అన్ని గ్రామాలలో సమస్యలే తప్ప అభివృద్ధి జాడే లేదు ఇన్ని సమస్యలకు కారణమైన ఈ అగ్రకుల పార్టీలను అంతం చేయడానికి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు ధర్మ సమాజ్ పార్టీ వెంటే నడుస్తామని రాజకీయ చైతన్యంతో ముందడుగు వేస్తున్నారు ఆ దిశగా కంటాత్మకూర్ గ్రామ ప్రజలు కూడా ధర్మసమాజ్ పార్టీ వింటే నడిచి రాబోయే ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీని గెలిపించుకొని మనమే సొంతంగా అధికారంలోకి రావాలని పిలుపునిచ్చారు. తధానంతరం రామకృష్ణాపూర్ గ్రామానికి పాదయాత్ర కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జి చుక్క రత్నాకర్ జిల్లా రాష్ట్ర నాయకులు రాజు పూలమాల, నాయకులు గోల్కొండ రాజేష్, నరేష్ నియోజకవర్గ నాయకులు మంతెపూరి తిరుపతి, బుస్స తిరుపతి, కన్నయ్య, ప్రదీప్, సుమంత్, ప్రశాంత్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్




**వరంగల్ శివనగర్, ఆగస్టు 28, మనం న్యూస్ :** అక్టోబర్ 01, 02 తేదీలలో 2023 జాతీయ స్థాయిలో శాస్రియ నృత్య పోటీలు సాంప్రదాయ కూచిపూడి ప్రదర్శనలు హన్మకొండ అంబేద్కర్ భవన్ లో ఎన్‌సిఎన్ కళాక్షేత్రం వార్షికోత్సవ సందర్భంగా నృత్య భరత్ కళా ఫౌండేషన్ సౌజన్యంతో ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది ఈ ఉత్సవాలలో దేశ నలుమూలల నుండి అనేక శాస్రియ నృత్య కారులు పాల్గొననున్నారు దానికి సంబంధించిన పోస్టర్ ని 'ఓ' సిటీ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండర్ నృత్య గురువు కొంతం వెంకటేశ్వర్లు, కార్యదర్శి అప్పం రాధికా, సహాయ కార్యదర్శి గుళ్ళపల్లి వాణి, సంస్కృతిక కార్యదర్శి అప్పం చందన, డివిజన్ అధ్యక్షులు గడ్డం రాజేష్, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్



**రేగొండ, ఆగస్టు 28, మనం న్యూస్ :** రేగొండలో వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు నూతన గృహప్రవేశ మహోత్సవానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, సహచర ఎమ్మెల్యేలు ఎంపీ ఎమ్మెల్సీ చైర్మన్లు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు కి ఎమ్మెల్యే నరేందర్ శుభాకాంక్షలు తెలిపారు

# ఎమ్మెల్యే నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన రైతు రుణ విమోచన చైర్మెన్



**హనుమకొండ టౌన్, ఆగస్టు 28, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనని ప్రకటించిన సందర్భంగా హనుమకొండలో తెలంగాణ రైతు రుణవిమోచన చైర్మెన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చేర్మెన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే నరేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే తోపాటు రాష్ట్ర రైతు సంఘ నేతలు, నాయకులు ఉన్నారు